







# ఎలాంటి పొరపాట్లు తావు లేకుండా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ చేయాలి

## :రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి

స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ను ఎలాంటి పొరపాట్లు లేకుండా పూర్తి చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర అదనపు ముఖ్య ఎన్నికల అధికారి లోకేష్ కుమార్, ఇతర అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు-ఎన్నికల అధికారులు,ఈ ఆర్ ఓ లతో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పురోగతిపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ 2002 ఎలక్టోరల్ జాబితాతో నియోజకవర్గాల వారిగా 2025 ఎలక్టోరల్ జాబితా మ్యాపింగ్ చేసి 4 కేటగిరీలుగా విభజించడం జరిగిందని తెలిపారు.

# తప్పుడు రిపోర్టులతో వెంచర్‌కు పర్మిషన్లు

హై టెన్షన్ లైన్లు లేవని తప్పుడు ధృవపత్రం..??

అధికారుల నిర్లక్ష్యం బహిర్గతం

జాతీయ రహదారి నిబంధనలు ఉల్లంఘన





రాష్ట్ర పశు సంవర్ధక,మత్స్య,డైరీ అనివృద్ధి, క్రీడలు, యువజన శాఖ మంత్రి వాకిటి శ్రీహరి

33 జిల్లాలో కోల్డ్ స్టోరేజ్ లు ఏర్పాటు కు డి.పి.ఆర్.ల తయారు చేయుటకు ఆదేశాలు

మహబూబ్ నగర్ జిల్లా హాన్వాడ మండలం ఇబ్రహీం బాద్ హేమ సముద్రం చెరువులో చేప పిల్లలు వదలిన మంత్రి వాకిటి శ్రీహరి, మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస రెడ్డి

# మత్స్యకారుల ఆర్థిక అభివృద్ధి ఉపాధికి ప్రభుత్వం చర్యలు

రాష్ట్రం లో మత్స్య పరిశ్రమ పై ఆధారపడ్డ మత్స్యకారుల ఆర్థిక అభివృద్ధి, ఉపాధికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర పశు సంవర్ధక, మత్స్య, డైరీ అబివృద్ధి, క్రీడలు, యువజన శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. మత్స్యకారులకు 100 శాతం రాయితీతో చేపలు పంపిణీ కార్యక్రమాన్ని శనివారం మహబూబ్ నగర్ నియోజకవర్గం, హన్వాడ మండలం, ఇబ్రహీం బాద్ లోని హేమ సముద్రం దగ్గర మత్స్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈకార్యక్రమానికి మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తో కలిసి మంత్రి ముఖ్య అతిథిగా హాజరై హేమ సముద్రంలో ఒక లక్ష 80 వేల చేపలు పిల్లలు పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు.

# కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

? నేడే ఆభరణాల అలంకరణోత్సవం.

? దేవస్థానం చైర్మన్ గౌని గోవర్ధన్ రెడ్డి



**? అడ్డాకుల. అక్టోబర్ 25 ( ప్రజా జ్యోతి )** పేదల తిరుపతిగా పేరుగాంచిన కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాలు ఆదివారం నుండి ప్రారంభమవుతున్నాయని దేవస్థానం చైర్మన్ గౌని గోవర్ధన్ రెడ్డి తెలిపారు. చిన్న చింతకుంట మండలంలోని కురుమూర్తి గుట్టపై వెలసిన స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఈనెల 26న ఆదివారం ఉదయం 8 గంటలకు ఆత్మకూరు ఎస్బిహెచ్ బ్యాంకులో ఉన్న స్వామివారి ఆభరణాలను అక్కడి నుండి ఊరేగింపుగా తరలించి అమ్మాపూర్ సంస్థానాదీశులు రాజా రాంభూపాల్ ఇంటిలో సాంప్రదాయబద్ధంగా ఆభరణాలకు పూజా కార్యక్రమం నిర్వహిస్తారని చెప్పారు. ఈ కార్యక్రమానికి పశుసంవర్ధక శాఖ మాత్యులు వాకిటి శ్రీహరి, దేవరకద్ర శాసనసభ్యులు మధుసూదన్ రెడ్డిలు ముఖ్య అతిథులుగా పాల్గొంటారని తెలిపారు. పూజా కార్యక్రమం అనంతరం రాజా రాంభూపాల్ నివాసంలో భక్తులందరికీ భోజన కార్యక్రమం ఏర్పాటు చేయటం జరిగిందని వివరించారు. పూజ, భోజన కార్యక్రమం అనంతరం స్వామివారి ఆభరణాలను కురుమూర్తి స్వామి దేవాలయం దగ్గరికి ఊరేగింపుగా తీసుకొని వెళ్లి రాత్రి ఏడున్నర గంటలకు భక్తిశ్రద్ధలతో స్వామివారికి అలంకరణ చేయటంతో మొదటి పూజా కార్యక్రమం పూర్తవుతుందని పేర్కొన్నారు. కావున ఆదివారం ఉదయం 8 గంటల నుండి రాత్రి ఏడున్నర గంటల వరకు జరిగే కార్యక్రమంలో భక్తులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని స్వామి వారి ఆభరణాల అలంకరణ ఉత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# ఎలాంటి పొరపాట్లు తావు లేకుండా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ చేయాలి


:రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి




గద్వాల అక్టోబర్ 25(ప్రజా జ్యోతి ప్రతినిధి):స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ను ఎలాంటి పొరపాట్లు లేకుండా పూర్తి చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు.శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర అదనపు ముఖ్య ఎన్నికల అధికారి లోకేష్ కుమార్, ఇతర అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు-ఎన్నికల అధికారులు,ఈ ఆర్ ఓ లతో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పురోగతిపై సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ 2002 ఎలక్టోరల్ జాబితాతో నియోజకవర్గాల వారిగా 2025 ఎలక్టోరల్ జాబితా మ్యాపింగ్ చేసి 4 కేటగిరీలుగా విభజించడం జరిగిందని తెలిపారు.ఇందులో కేటగిరీ ఏ లో 1987 కంటే ముందు జన్మించి 2002,2025 ఎలక్టోరల్ జాబితాలో నమోదు కాబడిన వారు, కేటగిరీ బి లో 1987 కంటే ముందు జన్మించి 2002 ఓటరు జాబితాలో లేకుండా 2025 జాబితాలో నమోదు కాబడిన వారు,కేటగిరీ సి లో 1987 నుంచి 2002 మధ్యలో జన్మించి 2025 ఓటరు జాబితాలో నమోదు కాబడిన వారు, కేటగిరీ డి లో 2002-2007 మధ్యలో జన్మించిన వారిగా విభజించడం జరిగిందని తెలిపారు.అన్ని కేటగిరీలు కలిపి రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 3 కోట్ల 33 లక్షల ఓటర్లను మ్యాపింగ్ చేయడం జరిగిందని తెలిపారు.మొదట మ్యాపింగ్ చేయబడిన కేటగిరి ఏ జాబితాను బి ఎల్ ఓ యాప్ ద్వారా నిర్ధారించుకోవాలని,తద్వారా ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా పోర్టల్ లో నమోదు చేయబడుతుందని తెలిపారు.అనంతరం కేటగిరి సి, క్యాటగిరి డి లలోని ఓటర్లను కేటగిరి ఏ కు మ్యాపింగ్ చేయాలని,ఈ ప్రక్రియను ఎ ఈ ఆర్ఆ ఓ ల ఆధ్వర్యంలో బి ఎల్ ఓ సూపర్ వైజర్లు, బి ఎల్ ఓ లు బి ఎల్ ఓ యాప్ ద్వారా వచ్చే శనివారం నాటికి పూర్తి చేయాలని తెలిపారు.జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బి.యం.సంతోష్ మాట్లాడుతూ,బి ఎల్ ఓ లు,ఎల్ ఓ సూపర్ వైజర్లకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని,మొదట కేటగిరి ఏ ఓటరు జాబితాను బిఎల్ఓ యాప్ ద్వారా నిర్ధారించిన తర్వాత కేటగిరి సి,డి లను కేటగిరి ఏ కు లింక్ చేయడం జరుగుతుందని, ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా,నిర్ణీత గడువులోగా పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ అలివేలు,తహసిల్దార్ మల్లికార్జున్,ఎన్నికల విభాగం అధికారి కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఊరికి దూరంగా వైన్ షాపులు ఉండాలని.

ప్రజల నుండి సంతకాల సేకరణ.




**కొల్లాపూర్ అక్టోబర్ 25 ప్రజా జ్యోతి.** ఊరి ప్రజలు ఆరోగ్య పరిరక్షణ కొరకు ప్రశాంతత ఏర్పడేందుకు వైన్ షాపులను ఊరికి దూరంగా ఉండాలి అని అందుకు ప్రజల నుండి ప్రజా అభిప్రాయ సంతకాల సేకరణ నిర్వహించారు. పెంట్లవెల్లి గ్రామం గ్రౌండు అనేది ఉంటే తాగుబోతుల వేషాలు వేయరు. ఇంత పెద్ద గ్రామపంచాయతీ ఉన్న ఊరు లో నడి బొడ్డున బస్టాండ్ సమీపం దగ్గర వైన్ షాపులు ఉన్నందుకు ప్రజలకు ఎన్నో ఇబ్బందులు గురి చేస్తున్న విషయం. పగలు రాత్రి తేడా తెలియకుండా తాగుబోతులు ఎన్నో అనర్ధాలకు దారులు తీస్తున్నారు. గ్రంథాలయము పక్కన ప్రజా సేకరణ ఫ్లెక్సీ పెట్టి ప్రజా అభిప్రాయ సేకరణ కొరకు ప్రజల దగ్గర నుండి సంతకాల సేకరణలు చేస్తున్నారు.ఇట్టి విషయాన్ని వెలుగులోకి తీసుకువచ్చిన పెంట్లవెల్లి గ్రామ సామాజిక కార్యకర్త మేఘ రాజు. బస్టాండ్ ఆవరణను తాగుబోతులు బీరు సీసాలతో విస్కీ సీసాలతో పేపర్లు కవర్లు పడవేస్తున్న సందర్భంగా బస్టాండ్ పరిశుభ్రంగా లేనందువలన ఇట్టి విషయాన్ని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి. రోడ్డు భవన శాఖ మంత్రి స్పందించి, ఎక్సైజ్ శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేసి. బస్టాండు ఆవరణలో ఉన్న వైన్స్ షాపులను తొలగిస్తారని ప్రజల అభిప్రాయ సంతకాల సేకరణ నిర్వహించారు. గ్రామం పారిశుద్ధంగా ఉంటే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారు.

## జోహార్ కామ్రేడ్ మదగని పెద్ద రాముడు జోహార్.




వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్. మండల కేంద్రంలోని, మండల కమిటీ ఆధ్వర్యంలో వీపనగండ్ల పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఉప సర్పంచ్ కామ్రేడ్ పెద్ద రాములు అనారోగ్యంతో శనివారం రోజు చనిపోయిన సందర్భంగా వారి భౌతికాయానికి పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి జబ్బార్, పార్టీ సీనియర్ నాయకులు మహమూద్, పెద్ద కాజా, మండల కార్యదర్శి డి బాల్ రెడ్డి ఇతర గ్రామ పార్టీ నాయకులతో కలిపి పార్టీ జెండాను కప్పి, పూలదండ వేసే నివాళులర్పించడం జరిగింది. సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎండి జబ్బార్ మాట్లాడుతూ వీపనగండ్ల పార్టీ నిర్మాణంలో కీలక బాధ్యతలు వహించిన పేదప్రజల కోసం అనేక ఉద్యమాలు నిర్వహించిన ఉద్యమంలో అనేక ఆటుపోట్లను దాడులను ఎదుర్కొని పార్టీ ఎదుగుదల కోసంగ్రామ అభివృద్ధి కోసం దాదాపు 40 సంవత్సరాల పాటు కృషి చేసి, ఉపసర్పంచ్ పనిచేసిన కామ్రేడ్ మధుగని పెద్దరాముడు మరణం వీపనగండ్ల పార్టీకి తీరని లోటు.వారి మరణానికి సంతాపం తెలియజేస్తున్నాను.జోహార్ కామ్రేడ్ పెద్ద రాముడు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు రవి ప్రసాద్ గౌడ్ కెవిపిఎస్ నాయకులు మురళి, పార్టీ సీనియర్ నాయకులు బాలస్వామి, సిహెచ్ వెంకటయ్య, మండల నాయకులు ఆశన్న, ఈశ్వర్, చిన్న రాముడు, ఆంజనేయులు వెంకన్న ,రామకృష్ణ, నవీన్, రాముడు ,రామన్ గౌడ్, రఘు, నాగరాజు, శరత్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్.ఐ.ఆర్. జాబితా పకడ్బందిగా తయారు చేయాలి

:రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి

**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి అక్టోబర్25:** స్పెషల్ ఇంటెన్సీవ్ రివిజన్ పై సీఈఓ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో పేట కలెక్టరేట్ నుంచి పాల్గొన్న జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్.ఎస్.ఐ.ఆర్. ఓటర్ జాబితా పకడ్బందిగా తయారు చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి అన్నారు.స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పై అన్ని జిల్లాల కలెక్టర్ల తో రాష్ట్ర ఎన్నికల సంఘం సీఈఓ సి. సుదర్శన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.నారాయణ పేట కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఈ వీసి లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ఎస్.ఐ.ఆర్. నిర్వహణ కోసం చేపట్టిన ప్రిపరేటరీ కార్యాచరణలో పురోగతి ఉండాలని, 2002 లో చేసిన ఎస్.ఐ.ఆర్. తో 2025 స్పెషల్ సమ్మరీ రివిజన్ ఓటర్ జాబితా మ్యాపింగ్ ప్రక్రియను బూత్ స్థాయి అధికారుల సహకారం తీసుకొని వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ఎస్.ఐ.ఆర్. నిర్వహణ కంటే ముందు ప్రతి పోలింగ్ బూత్ స్థాయిలో 2002 ఎస్.ఐ.ఆర్. డేటాను




2025 ఎస్.ఐ.ఆర్. డేటా తో కంపేర్ చేసుకోవాలని ఈ రెండు జాబితాలో కామన్ గా ఉన్న పేర్లు మినహాయించి 2002 తర్వాత ఓటరుగా నమోదైన వారి వివరాలను క్షేత్ర స్థాయిలో మరోసారి ధృవీకరించాల్సి ఉంటుందన్నారు.ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను, స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వర్, ఆర్డీఓ రామచంద్రనాయక్, తహాసీల్దార్ అమరేంద్ర కృష్ణ, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు అఖిల ప్రసన్న , రాణి దేవి, తదితరులు పాల్గొన్నారు.

# అడ్డాకులలో పందులను తొలగించరా...

? అడ్డాకుల. అక్టోబర్ 25 ( ప్రజా జ్యోతి ) అడ్డాకులలో పందుల బెడద ఎక్కువైందని, పందులను గ్రామం నుండి తొలగించి ఊరు బయటకి పంపించాలని ప్రజలు కోరుతున్నారు. గత సంవత్సరం పందులు ఎక్కువ కావడంతో గ్రామస్తులు కొంతమంది అధికారులకు ఫిర్యాదు చేశారు. అప్పుడు స్పందించిన పంచాయతీ అధికారులు పందుల పెంపకం దారులను పిలిచి గ్రామం వెలుపల గుడిసెలు నిర్మించుకొని పందులను పెంచుకోవాలని సూచించడంతో అడ్డాకుల గ్రామం నుండి పందులను తొలగించారు. ప్రస్తుతం గ్రామంలోని ఏ వీధిలో చూసిన పందులు విచ్చలవిడిగా తిరుగుతున్నాయి. పందుల ద్వారా రోగాలు వ్యాపిస్తాయని, తెలిసి కూడా అధికారులు పట్టించుకోవడంలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. కొన్ని వీధులలో పిల్లల పందులు గేటు లేని ఇళ్లలోకి ప్రవేశించి మొక్కలను పూర్తిగా ధ్వంసం చేస్తున్నాయి. వీధిలోంచి వెళుతున్న



చిన్నపిల్లలను వెంబడించడంతో పిల్లలు భయభ్రాంతులకు గురవుతున్నట్లు ప్రజలు వివరిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పందులను అడ్డాకుల గ్రామం నుండి ఊరు బయటికి తరలించేలా చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# తప్పుడు రిపోర్టులతో వెంచర్‌కు పర్మిషన్లు

హై టెన్షన్ లైన్లు లేవని తప్పుడు ధృవపత్రం..??

అధికారుల నిర్లక్ష్యం బహిర్గతం

జాతీయ రహదారి నిబంధనలు ఉల్లంఘన జడ్చర్ల, అక్టోబర్ 25, ప్రజా జ్యోతి నూతన వెంచర్ అనుమతుల కోసం మహబూబ్నగర్ మూడా కార్యాలయానికి సమర్పించిన పత్రాలలో తప్పుడు వివరాలు నమోదు చేసి పంపిన సంఘటన జడ్చర్ల మండలంలో చోటు చేసుకుంది. సదరు వెంచర్ లో రోజుకు ఒకటి చొప్పున అక్రమ లీలలు వెలుగులోకి వస్తున్నాయి. జాతీయ రహదారిని అనుకొని సర్వీస్ రోడ్డు లేకుండా వెంచర్ ఏర్పాటు చేస్తున్నారన్న



అంశం మీద ఇప్పటికే జాతీయ రహదారుల డి ఈ ఈ, ఈఈలు వెంచర్ అనుమతుల వివరాలపై అతి త్వరలో పునః సమీక్షించనున్నామని తెలిపారు. ఇదిలా ఉండగా మండలంలోని గంగాపురం గ్రామ శివారులో సర్వేనెంబర్ 601 లో 8 ఎకరాల 17 గుంటలలో వెంచర్ ఏర్పాటు చేస్తున్నారు. ఇట్టి వెంచర్లో చెరువు, కుంటలు లేవు అని రెవెన్యూ ఇన్స్పెక్టర్ నిర్ధారించారు, కానీ ఈ వెంచర్ లో హై టెన్షన్ వైర్లు అయిన 11 కె.వి, 33 కెవి లైను ఏవి కూడా లేవని రిపోర్టు ఇచ్చారు. అధికారులు ఇచ్చిన రిపోర్టులో ఎలాంటి హై టెన్షన్ వైర్లు లేవని రిపోర్టు ఇవ్వడంతో అదే రిపోర్టును మూడాధికారులకు సమర్పించి సదరు వెంచర్నిర్వాహకులు ఎంచక్కా పర్మిషన్ తీసుకున్నారు. ఇక్కడి వరకు పరిస్థితి బాగానే ఉన్నా అసలు పరిస్థితి గూర్చి జడ్చర్ల విద్యుత్ శాఖ ఏడి చంద్రశేఖర్ వివరణ కోరగా వెంచర్లో ఉన్నటువంటి హై టెన్షన్ వైర్ రూట్ మార్చేందుకు నిర్వాహకులు దరఖాస్తు చేసుకోవాలని, ఎస్టిమేషన్ వేసినానంతరం, దానికి నిర్ణయించిన రుసుం చెల్లిస్తే వర్క్ ప్రోగ్రెస్ చేసి విద్యుత్ లైన్ మార్చేందుకు చర్యలు తీసుకుంటామని ఏడి తెలిపారు. జడ్చర్ల ఎమ్మార్వో నర్సింగరావు హై టెన్షన్ వైర్లు ఉన్నా కూడా లేనట్లు ఇచ్చిన రిపోర్టుపై వివరణ ప్రజా జ్యోతి అడగగా తనకు విద్యుత్ విషయాలపై సరైన అవగాహన లేదని, మళ్లీ రెవెన్యూ ఇన్స్పెక్టర్ తో విచారణ జరిపించి సరైన రిపోర్టును అందిస్తామని ఎమ్మార్వో తెలియజేశారు.

# పల్లె ప్రాంతాల్లో రైతులు తమ వ్యవసాయ భూమి సారవంతం కావాలని.

నాగ దేవతలను భక్తి శ్రద్ధలతో భక్తులు పూజిస్తారు.

సంతానం లేని వారికి సంతానం.

ఆరోగ్య విద్య ఉద్యోగ వివాహం సంబంధం.

సుబ్రహ్మణ్యస్వామిని భక్తిశ్రద్ధలతో భక్తులు కొలుస్తారు.



**కొల్లాపూర్ అక్టోబర్ 25 ప్రజా జ్యోతి.** నాగుల చవితి వెళ్లిన మరునాడే నాగ పంచమి వస్తుంది. సుబ్రహ్మణ్య స్వామిని ఆరాధించే భక్తులు. రెండు రోజులు నాగుల పుట్టలో పాలు పోస్తారు. అలాగే సుబ్రహ్మణ్య స్వామి వారి దేవాలయంలో అభిషేకాలు నిర్వహించడం. నాగులకు పురాణాల్లో ప్రత్యేకమైన స్థానం ఉంది. కార్తీక మాసంలో శుక్ల పక్షం చవితి తిథి రోజున నాగుల చవితి వస్తుంది. ఈ రోజు నాగ దేవతలను పూజించడం ద్వారా భక్తులు సర్ప భయాలను తొలగించు కోవచ్చు. అలాగే సంతాన సిద్ధితోపాటు కుటుంబంలో సుఖ సంతోషాలను సైతం పొందవచ్చని శాస్త్ర పండితులు చెబుతారు.ఇక నాగుల చవితి పండగకు సంబంధించి పురాణ కథలను అందరు బలంగా నమ్ముతారు. ముఖ్యంగా నాగ దేవతను పూజించడం ద్వారా సర్ప దోషం తొలుగుతుందని భక్తులంతా బలంగా నమ్ముతారు.శుక్ల పక్షం చవితి తిథి రోజు నాగ దేవతను ఆరాధించడం వల్ల.సర్ప దోష నివారణ కలుగుతుంది. సంతానం లేని వారు. సర్ప దేవతలను పూజించాలి. తద్వారా సంతాన భాగ్యం కలుగుతుంది. దీంతో కుటుంబంలో సుఖ సంతోషాలు కలుగుతాయి. పల్లె ప్రాంతాల్లో రైతులు. తమ పంటలను రక్షించుకునేందుకు నాగ దేవతలను భక్తి శ్రద్ధలతో ఆరాధిస్తారు. పంటలు సమృద్ధిగా పండాలని. అలాగే వ్యవసాయ భూమి సారవంతం కావాలని వారు సుబ్రహ్మణ్య స్వామి వారిని ప్రార్థిస్తారు. దీంతో పంటలు అధిక దిగుబడికి, పశు పక్ష్యాదులకు నాగదేవత రక్షణ చేకూరుస్తుందని భక్తులు ప్రగాఢంగా విశ్వసిస్తారు. వివిధ ప్రాంతాల్లో పుట్టలుంటాయి. అలాగే పలు దేవాలయాల్లో నాగ ప్రతిమలు ఉంటాయి. పుట్టల్లో పాలు పోయ్యాలి. ఇక దేవాలయాల్లోని ప్రతిమల ముందు ఆవు పాలు ఉంచాలి. తులసి దళాలు, పువ్వులను స్వామి వారికి సమర్పించాలి. అలాగే పంచామృతం నైవేద్యంగా అందించాలి. స్వామి వారికి పాలు సమర్పించడం వల్ల సర్ప దోషాలు తొలగి పోతాయని భక్తులు నమ్ముతారు. అలాగే స్వామి వారికి నువ్వులతో చేసిన చిమ్మిలి ఉండతోపాటు బెల్లం, పెసరపప్పు, చలివిడి నైవేద్యంగా సమర్పించాలి. నాగ పంచమి రోజు సుబ్రహ్మణ్యస్వామిని ఆరాధించడం ద్వారా జీవితంలో సుఖ శాంతులు కలుగుతాయి. భార్య భర్తల మధ్య వున్నా విభేదాలు ఉంటే తొలగి సుకంగా వుంటారు, అలాగే సర్ప దోషంతోపాటు ఇతర వ్యాధులకు సంబంధించిన దోషాలు సైతం తొలుగుతాయని భక్తులు భావిస్తారు.ఆ రోజు ఉదయం ఉదయం సుబ్రమణ్య స్వామికి అభిషేకం చేసి సుబ్రహ్మణ్యాష్టం చదువుకోవాలి. కొంత మందికి గుడికి వెళ్లలేని వారు అభిషేకం చేయించుకున్నా మంచి ఫలితాలుంటాయి. కుటుంబ అభివృద్ధి, పిల్లల అభివృద్ధి, ఆరోగ్యం, విద్య, వివాహం కానివారికి వివాహం సంబంధం కుదరడం, ఉద్యోగంలో అభివృద్ధి కలుగుతుంది.

# ఉన్నత లక్ష్యసాధనకు కష్టపడి చదవాలి

మహబూబ్ నగర్ అక్టోబర్ 25 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి ) విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకుని లక్ష్యం సాధించేందుకు కష్టపడి చదవాలని కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. శనివారం హన్వాడ మండలంలో కె.జి.బి.వి ని, ప్రభుత్వ ఉన్నత పాఠశాలను ప్రాథమిక ఆరోగ్య కేంద్రను, ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. హన్వాడ మండల కేంద్రం లో కె .జి.బి.వి ని తనిఖీ చేశారు. ఆరవ తరగతి విద్యార్థులతో విద్యా బోధన, భోజనం నాణ్యత, ఇతర సమస్యలపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. తరగతి గదిలో చెత్తాచెదారం గమనించి గమనించి తరగతి గదిని శుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు ఉదయం అల్పాహారం గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు తరగతి గదులు, చుట్టుపక్కల పరిసరాలు ఎప్పటికప్పుడు పరిశుభ్రం చేసుకోవాలని, పరిసరాలు శుభ్రంగా లేకపోతే పిల్లలకు ఆరోగ్య సమస్యలు వస్తాయని ఉపాధ్యాయులను ఆమె ఆదేశించారు. తర్వాత ప్రభుత్వ ఉన్నత పాఠశాలను తనిఖీ చేశారు. బయట ఆడుకుంటున్న విద్యార్థుల చేతి గోళ్ళు గమనించి పెరిగిన వెంటనే తీసుకోవాలని, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని కలెక్టర్ వారికి వివరించార పదవ తరగతి చదువుతున్న తరగతి వెళ్ళి విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థులు ప్రతి సబ్జెక్టు పై అవగాహన కలిగి ఉండాలని, గణిత శాస్త్రం, భౌతిక శాస్త్రం సబ్జెక్టులపై ప్రత్యేకమైన శ్రద్ధ వహించాలని అన్నారు. ఈ సంవత్సరం వార్షిక పరీక్షల్లో 100 ఉత్తీర్ణత సాధించాలని అన్నారు. ఏ సబ్జెక్ట్ లో నైనా సందేహాలు ఉంటే



సంబంధిత ఉపాధ్యాయులతో నివృత్తి చేసుకోవాలని సూచించారు. ఉపాధ్యాయులతో బోధనాభ్యాసన పై చర్చించి తెలుసుకున్నారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. పి.హెచ్.సి.లో ప్రతిరోజు ఓ.పి. నమోదు గురించి అడుగగా, 100 నుంచి 150 వరకు ఉంటుందని వైద్య సిబ్బంది తెలిపారు. ఆసుపత్రిలో లేబర్ రూం ను, ల్యాబ్ టెక్నీషియన్, ఐ.పి వార్డ్ , ఫార్మసీ సందర్శించి పరిశీలించారు. అక్కడున్న సిబ్బంది మాట్లాడుతూ మాకు టాయిలెట్స్ ను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. పి. హెచ్ సి.లో ప్రసవాలు గురించి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో మందులు కొరత లేదని కలెక్టర్ కు సిబ్బంది తెలిపారు. కలెక్టర్ వెంట మండల అధికారులు ఉన్నారు.

# మత్స్యకారుల ఆర్థిక అభివృద్ధి ఉపాధికి ప్రభుత్వం చర్యలుజి

**రాష్ట్ర పశు సంవర్ధక,మత్స్య,డైరీ అనివృద్ధి,**
**క్రీడలు, యువజన శాఖ మంత్రి వాకిటి శ్రీహరి**
**33 జిల్లాలో కోల్డ్ స్టోరేజ్ లు ఏర్పాటు కు**
**డి.పి.ఆర్.ల తయారు చేయుటకు ఆదేశాలు**
**మహబూబ్ నగర్ జిల్లా హాన్వాడ మండలం ఇబ్రహీం బాద్ హేమ**
**సముద్రం చెరువులో చేప పిల్లలు వదలిన మంత్రి వాకిటి శ్రీహరి,**
**మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస రెడ్డి**

మహబూబ్ నగర్ అక్టోబర్ 25 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి ) రాష్ట్రం లో మత్స్య పరిశ్రమ పై ఆధారపడ్డ మత్స్యకారుల ఆర్థిక అభివృద్ధి, ఉపాధికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర పశు సంవర్ధక, మత్స్య, డైరీ అభివృద్ధి, క్రీడలు, యువజన శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. మత్స్యకారులకు 100 శాతం రాయితీతో చేపలు పంపిణీ కార్యక్రమాన్ని శనివారం మహబూబ్ నగర్ నియోజకవర్గం, హన్వాడ మండలం, ఇబ్రహీం బాద్ లోని హేమ సముద్రం దగ్గర మత్స్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈకార్యక్రమానికి మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తో కలిసి మంత్రి ముఖ్య అతిథిగా హాజరై హేమ సముద్రంలో ఒక లక్ష 80 వేల చేపలు పిల్లలు పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూతెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాలో చేపలు నిల్వ చేయడానికి కోల్డ్ స్టోరేజ్ లు ఏర్పాటు కు డి.పి.ఆర్. రూపొందించనున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో గోదావరి, కృష్ణ నదుల మధ్యన ఉన్న అన్ని చెరువులలో ఎన్నడూ లేనివిధంగా 94 కోట్ల రూపాయల విలువైన 84 కోట్ల చేప పిల్లలను సుమారు 26 వేల చెరువుల్లో, 29 కోట్ల రూపాయల విలువైన 10 కోట్ల రోయ్యలను 300 నీటి వనరుల్లో విడుస్తున్నామని ఆయన చెప్పారు. రాష్ట్ర క్యాబినెట్ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే మత్స్య శాఖకు బడ్జెట్ పెంచాలని మార్చిలో కేటాయింపులు జరుగుతాయని,కాని మంత్రిగా కోరిన వెంటనే 123 కోట్ల కేటాయింపు చేసినట్లు తెలిపారు. రాష్ట్రం లో మత్స్య రంగం పై ఆధారపడ్డ 5 లక్షల మత్స్యకారులు, మత్స్య సహకార సంఘాల సభ్యులకు ఆర్థికంగా అభివృద్ధి, ఉపాధి కల్పించేలా ఉచిత చేప పిల్లలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. రైతుల నుండి వడ్లను కొని బియ్యం తయారుచేసి చౌక ధర దుకాణాల



ద్వారా పేదలకు కుటుంబంలో ఒక్కొక్కరికి 6 కిలోల సన్న బియ్యం పంపిణీ చేసిన విధం గానే చేపలను ఎండ బెట్టి పౌడర్ తయారీ చేసి పాఠశాలల పిల్లలకు ఆరోగ్యంగా ఉండేలా సరఫరాకు ఆలోచన చేసి అధ్యయనం చేస్తున్నట్లు తెలిపారు. గతంలో చిన్న సైజు చేపలు పంపిణీ చేసే వారని అన్నారు. పారదర్శకంగా చెరువు వద్ద చేపల సంఖ్య, ఖర్చు, మత్స్య సహకార సంఘం, ఎస్. ఐ పేర్లు, ఫోన్ నంబర్ లతో బోర్డ్ లు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. మత్స్య కార సహకార సంఘాల్లో మత్స్యకారులకు సభ్యత్వం కల్పిస్తామని అన్నారు. మత్స్య కారులకు చేపల విక్రయానికి 60 మొబైల్ వాహనాలు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మన ఆత్మబంధువు క్యాబినెట్ లో ఉన్నారని, మన సమస్యలు ఏవి ఉన్న ముఖ్యమంత్రి ని ఒప్పించి సాధించే వ్యక్తి మన మంత్రి శ్రీహరి అని ఆయన అన్నారు. సర్పంచ్ నుంచి అంచెలంచెలుగా ఎదిగి నేడు రాష్ట్ర మంత్రిగా ఉన్న వాకిటి శ్రీహరికి కొన్ని కోట్ల మంది కోల్డ్ స్టోరేజ్ పాయింట్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే మంత్రి ని కోరారు. మీకోసం ఎంతో చేస్తున్న ప్రజా ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. మత్స్యకారులు ఆర్థికంగా ఎదిగేందుకు కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, రాష్ట్ర మత్స్య సహకార పెడరేషన్ అధ్యక్షుడు మెట్టు సాయి కుమార్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి, జిల్లా ఒలింపిక్ సంఘం అధ్యక్షులు ఎన్ పి వెంకటేష్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, వైస్ చైర్మన్ పెద్ద విజయ్ కుమార్, ఆర్.డి.ఓ. నవీన్, శాఖ ఏ.డి.రాధా రోహిణి, తదితరులు పాల్గొన్నారు.

## నేడు నల్లమల్లలో గవర్నర్ పర్యటన

**108 చెంచు జంటల సామూహిక వివాహాల్లో పాల్గొన్ననున్నారు**
**గవర్నర్ రాకతో అచ్చంపేటలో భారీ భద్రత ఏర్పాటు**
**డీఎస్పీ పల్లె శ్రీనివాస్**



నాగర్ కర్నూల్ అక్టోబర్ 25 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణ కేంద్రంలో 108 చెంచు జంటల సామూహిక వివాహాలకు ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ రాజ్ భవన్ నుంచి ఉదయం 9:30 కు బై రోడ్డుగా బయలుదేరి, అచ్చంపేట పట్టణంలోని చంద్రారెడ్డి గార్డెన్ కు 11 గంటల 50 నిమిషాలకు చేరుకొని సామూహిక వివాహాల్లో పాల్గొంటారు. తదనంతరం ఒకటిన్నరకి రాజ్ భవన్ కి బయలుదేరి వెళుతారు.. గవర్నర్ రాకతో అచ్చంపేట పట్టణంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు అచ్చంపేట డిఎస్పి పల్లె శ్రీనివాస్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ బంధ బస్తులో డివిజన్లోని ఎస్ఐలు సీఐలతోపాటు ఇంటలిజెన్స్ ఎస్పి ఎస్ఐలు సిబ్బంది పాల్గొంటారని ఆయన వివరించారు. 120 మంది పోలీస్ సిబ్బందితో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా గట్టిగా ఏర్పాట్లను పూర్తి చేశామని డీఎస్పీ పల్లె శ్రీనివాస్ తెలిపారు

## ప్రమాదం జరుగుతే బాధ్యులు ఎవరు.



కొల్లాపూర్ అక్టోబర్ 25 ప్రజా జ్యోతి. సింగోటం. ఎదుట్ల మధ్యల జరుగుతున్న డబుల్ రోడ్డు పనులు ఇందులో భాగంగానే నాగులపల్లి చెర్వు అలుగు దగ్గర బ్రిడ్జ్ నిర్మాణం చాలానేలలుగా జరుగుతున్నది కానీ ఇంతవరకు పూర్తి చేయలేదు.ఆల్టర్ నెట్ రహదారి వర్షానికి పగిలి ప్రమాదంగా మారిన ఇంతవరకు గుతేదార్ పట్టించుకోకపోవడం పాపాన లేదు వేటువంటి ప్రమాద హెచ్చరికలు గాని రేడియం డివైడర్ ఎక్కడ కూడా పెట్టలేదు మరి పాలకులు గుతేదార్లకు లొంగిపోయారా? ఈ ప్రమాదం జరగవచ్చు అనే కారణం తో కొల్లాపూర్ నుండి వనపర్తి వయా కొంట్రావుపల్లి. నాగులపల్లి తాండ మీదుగా నడిచే ఆర్టీసీ బస్సును నిలిపివేశారు దీనివల్ల ఇబ్బందులు ఎవరు పడుతున్నారంటే గిరిజన లంబాడా తాండ వాసులు. కావున అధికారులకు ముఖ్యంగా పంచాయత్ రాజ్ ఏ.ఈ. కి రిక్వెస్ట్ చేయడమంటే ఏమనగా మీరు తొందరగా ఆల్టర్ నెట్ రోడ్డును గుతేదార్ తో పునఃనిరించాలని కోరుకుంటున్నాను. కార్యక్రమంలో. నాగులపల్లి తాండ మింత్రీ.బాలునాయక్ రిటైర్డ్ ఏ.ఎస్.ఐ. మాజీ వార్డు సభ్యులు బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్త.

# ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరం విజయవంతం

నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి అక్టోబర్25: నారాయణపేట మండలం అప్పక్ పల్లి వద్ద గల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో శనివారం హైదరాబాద్ బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్/ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరం విజయవంతమైంది. శనివారం ఉదయం ఈ శిబిరాన్ని నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్నిక్కా రెడ్డి ప్రారంభించారు. శిబిరంలో ఏ ఏ స్క్రీనింగ్ పరీక్షలు చేస్తారని వైద్య నిపుణులను ఆమె అడిగి తెలుసుకున్నారు. క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించడానికి ఆరోగ్య విద్య కౌన్సిలింగ్, మహిళలకు పీ ఏ పీ స్మెర్, క్లినికల్ బ్రెస్ట్ ఎగ్జామినేషన్, మామోగ్రఫీ, అల్ట్రాసౌండ్ మెడ, అల్ట్రాసౌండ్ ఉదరం పెల్విస్,సోనో మామోగ్రఫీ, డిజిటల్ ఎక్స్ రే ఛాతీ,నోటి పరీక్షలు క్లినికల్ ప్రిస్క్రిప్షన్ ప్రకారం నిర్వహిస్తామని వైద్య నిపుణులు ఎమ్మెల్యే చిట్టెం పర్నిక్కా రెడ్డి కి తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు కొనసాగిన ఈ శిబిరంలో మొత్తం 191 మందికి స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మెడికల్ కళాశాల




ప్రిన్సిపల్, జిల్లా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సంపత్ కుమార్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జయ చంద్రమోహన్, జిల్లా ఆస్పత్రుల సమన్వయకర్త డాక్టర్ మల్లికార్జున్, బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ డాక్టర్లు, సిబ్బంది, జిల్లా ఆస్పత్రి వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర సహకార యూనియన్‌లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సొసైటీ సిబ్బంది మరియు డైరెక్టర్లు పాల్గొన్నరు

**చిన్నంబావి మండలం అక్టోబర్ 25 (ప్రజాజ్యోతి) చిన్నంబావి మండల పరిధిలోని** కొప్పునూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సొసైటీ సిబ్బంది మరియు డైరెక్టర్లు హైదరాబాద్ రాష్ట్ర సహకార సంఘం భవనం నందు వనపర్తి జిల్లా డి సి వో , ఎఫ్ పి ఓ లకు ఎంపికైన సొసైటీల చైర్మన్ లు, సీఈవోలు, డైరెక్టర్లు సిబ్బంది ఈ మీటింగ్ కు హాజరై రాష్ట్ర సహకార సంఘం ఎఫ్ పీ ఓ లను రైతుల సహకారంతో సభ్యత్వాలు చేయించి మీ ప్రాంతంలో రైతులకు ఉపయోగపడే విధంగా కార్యక్రమాలు భవిష్యత్తులో చేపట్టాలని ఇందుకు సంబంధించిన నిధులు 50% రైతులు పెట్టుబడి పెడితే మిగిలిన 50 శాతం కేంద్ర ప్రభుత్వం ఎఫ్ పీ ఓ అకౌంట్లో జమ చేయడం జరుగుతుంది ఇట్టి కార్యక్రమాలకు సంబంధించి మీ సొసైటీల పరిధిలో ఉన్నటువంటి రైతులకు అవగాహన కలిగించాలని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో వనపర్తి డి సి ఓ రాణి,



కొప్పునూరు సీఈఓ నాగరాజు, డైరెక్టర్లు డేగ శేఖర్ యాదవ్, శ్రీకాంత్ రెడ్డి, సొసైటీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించండి

**ఆదర్శభావాలు కలిగిన వ్యక్తి నవీన్ యాదవ్.. అలాంటి వ్యక్తిని ఎన్నుకుంటే జూబ్లీహిల్స్ అన్నిరంగాల్లో అభివృద్ధి చెందుతుంది.**

ప్రజలకు మంచి పనులు చేసి ఓట్లు అడుగుతున్నాం..

**జూబ్లీహిల్స్ అసెంబ్లీ 94వ డివిజన్ ఉప ఎన్నికల ప్రచారంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**జూబ్లీహిల్స్ :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు తగిన బుద్ధి చెప్పి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఈరోజు శనివారం జూబ్లీహిల్స్ అసెంబ్లీ పరిధి 94వ డివిజన్ లోని సీతానగర్, వినోభానగర్, ఐక్యమత్యనగర్, ద్వారకానగర్ మరియు మారుతినగర్ లలో కాంగ్రెస్ పార్టీ జూబ్లీహిల్స్ అభ్యర్థి నవీన్ యాదవ్ కు మద్దతుగా రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణా మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి తో కలిసి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఎన్నిక ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఆదర్శభావాలు కలిగిన వ్యక్తి నవీన్ యాదవ్ అని, అలాంటి వ్యక్తిని ఎన్నుకుంటే జూబ్లీహిల్స్ అన్నిరంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రజలకు మంచి పనులు చేసి ఓట్లు అడుగుతున్నామని ఎమ్మెల్యే చెప్పారు. ప్రజలను మరోసారి మోసం చేసేందుకు బీఆర్ఎస్ ప్రయత్నం చేస్తున్నదని అన్నారు.

## హరీష్‌పై మంత్రి ఫైర్

**హైదరాబాద్ :** రాష్ట్ర కేబినెట్ సమావేశంపై మాజీ మంత్రి హరీశ్ రావు చేసిన 'దండుపాళ్యం బ్యాచ్' వ్యాఖ్యలపై మంత్రి అడ్లూరి లక్ష్మణ్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలన, రెండేళ్ల కాంగ్రెస్ పాలనపై బహిరంగ చర్చకు సిద్ధమా అంటూ హరీశ్ రావుకు ఆయన సవాల్ విసిరారు. హైదరాబాద్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్దకు తాము వస్తామని, చర్చకు మీరు వస్తారా? అని సూటిగా ప్రశ్నించారు. సిద్దిపేటలో ఈరోజు మీడియాతో మాట్లాడిన అడ్లూరి లక్ష్మణ్.. హరీశ్ రావు వ్యాఖ్యలు చాలా బాధ కలిగించాయన్నారు. "ఒక ఉద్యమ నాయకుడు అయి ఉండి కేబినెట్‌ను అలా సంబోధించడం సిగ్గుచేటు. 2004లో ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీలో హరీశ్ రావు మంత్రిగా పనిచేశారు, ఆ విషయం ఆయన మరవొద్దు. మా కేబినెట్ మీటింగ్ ప్రజల అవసరాల కోసమే... అంతే తప్ప, దండుపాళ్యంలా దోచుకోవడానికి కాదు" అని ఆయన స్పష్టం చేశారు.పదేళ్ల అధికారంలో ఉన్న బీఆర్ఎస్ నేతలు ఇలా మాట్లాడటం దారుణమన్నారు. ఒక మాజీ ఎమ్మెల్యేతో, తన భజన మండలితో తనను తిట్టించడం ఎంతవరకు సమంజసమని హరీశ్‌ను ప్రశ్నించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 20 నెలలు కూడా కాకముందే ఇంతగా టార్గెట్ చేయడం సరికాదన్నారు. దళిత ముఖ్య మంత్రి, ఇంటికో ఉద్యోగం లాంటి హామీలను బీఆర్ఎస్ నెరవేర్చిందా? అని నిలదీశారు. పదేళ్లలో ఒక్కరికైనా నియామక పత్రం ఇచ్చారా? అని అడిగారు."ముఖ్యమంత్రిని, మంత్రులను ఏకవచనంతో మాట్లాడటం సరికాదు.

## విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి ఎమ్మెల్యే



**మహబూబ్ నగర్ అక్టోబర్ 25 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** జిల్లా కేంద్రంలో ఎస్.వి.ఎస్.మెడికల్ కళాశాల వెనుక దేవునిగుట్ట పై నూతనంగా శ్రీశ్రీశ్రీ కంఠ మహేశ్వర స్వామి, సురమాంబ శిల విగ్రహ స్థిర ప్రతిష్ఠ చేసిన దేవాలయం ను శనివారం రాష్ట్ర పశు సంవర్ధక, మత్స్య, డైరీ అభివృద్ధి, క్రీడలు యువజన శాఖ మంత్రి వాకిటి శ్రీ హరి, మహబూబ్ నగర్ శాసన సభ్యులు యెన్నం శ్రీనివాసరెడ్డి తో కలిసి సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. దేవాలయం కు చేరుకున్న మంత్రికి ఆలయ అర్చకులు పూర్ణ కుంభ స్వాగతం పలికి ఆశీర్వాదం అంద చేశారు. ఈ కార్యక్రమం లో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహా రెడ్డి, జిల్లా ఒలింపిక్ సంఘం అధ్యక్షులు ఎస్.పి వెంకటేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## అభివృద్ధితో దూసుకుపోతున్న సీఎం సొంత నియోజకవర్గం కొడంగల్




**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి అక్టోబర్25:** నారాయణపేట జిల్లా మద్దూరు మండల కేంద్రంలో ఉన్నటువంటి రేణివాట్ల చౌరస్తా నుండి రేణివట్ల గ్రామానికి వెళ్లే రహదారి నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా ప్రభుత్వం డబుల్ రోడ్డు మంజూరు చేయడంతో రోడ్డు పక్కన ఉన్న ఇల్లు ఉన్నటువంటి మద్దూరు మండల మాజీ జెడ్పిటిసి రఘుపతి రెడ్డి ఇంటి ప్రహరి గోడ కూల్చడం జరిగింది. ఈ నూతన డబుల్ రోడ్డు నిర్మాణానికి మద్దూరు మండలం మాజీ జెడ్పిటిసి రఘుపతి రెడ్డి పూర్తిగా సహకరించడం జరిగింది. కోడంగల్ నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా ప్రజలు అందరు సహకరించాలని మాజీ జెడ్పిటిసి రఘుపతి రెడ్డి కోరారు.

## ఘనంగా నాగుల చవితి

**హైదరాబాద్ :** లుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో నాగుల చవితి పండుగ అత్యంత భక్తి శ్రద్ధలతో కొనసాగుతోంది.. నాగులచవితిని పురస్కరించుకుని.. భక్తులు పుణ్యస్నానాలు ఆచరించి.. నాగ దేవతలను పూజిస్తున్నారు. చాలామంది ఉపవాసంతో పలు ఆలయాల్లోని పుట్టల వద్ద నాగుపాములను పూజిస్తున్నారు. పాలతోపాటు.. పలు పదార్థాలను నైవేద్యంగా సమర్పించి.. మొక్కులు చెల్లించుకుంటున్నారు. అయితే.. దీపావళి అమావాస్య తర్వాత కార్తీక మాసంలో వచ్చే ఈ నాగుల చవితికి ఎంతో ప్రాముఖ్యత ఉంది.